సాక్షి ఏలూరు

మంగళవారం । 18 । ఏప్రిల్ । 2023



గంజాయి ముఠా అరెస్టు

భీమడోలు మండలంలో గేదెల యజమానిపై దాడి ఘటనలో గంజాయి ముఠాకు చెందిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

8లో ▸



నిప్పు ముప్పు తప్పేలా !

వేసవిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయనే హెచ్చరికల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ అప్రమత్తమైంది. మాక్ డ్రిల్‌తో ప్రజలను అప్రమత్తం చేస్తోంది.

8లో ▸

22 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

ఏలూరు రామచంద్రరావుపేటలోని శ్రీవేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు వైశాఖ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.



8లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (మంగళవారం సాయంత్రం)	సహరి (బుధవారం వేకువజాము)
ఏలూరు	6.29	4.22
జంగారెడ్డిగూడెం	6.24	4.23
కైకలూరు	6.28	4.32

విద్యుత్ కోతలకు చెక్

- వేసవిలో సజావుగా విద్యుత్ సరఫరాకు చర్యలు
- కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం
- వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా



ఏలూరులోని ఏపీఈపీడీసీఎల్ కార్యాలయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వేసవి వచ్చిందంటే చాలు విద్యుత్‌కు విపరీతమైన డిమాండ్ పెరిగిపోతుంది. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలను మించిపోతుండడంతో ఏసీలు, కూలర్ల కామన్ అయిపోయాయి. దీంతో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా లేక కోతలతో ప్రజలు సతమతమయ్యేవారు. గతంలో వేసవిలో విద్యుత్ కోతలతో జనం అల్లాడిపోయేవారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాం నుంచి ప్రజలకు వేసవిలో పూర్తి స్థాయిలో విద్యుత్‌ను అందించడానికి ప్రైవేట్ సంస్థల నుంచి కొనుగోలు చేసి సరఫరా ప్రారంభించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ సైతం తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ వేసవిలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ సంస్థలను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ అధికారులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి ట్రాన్స్‌కో అధికారులను సమన్వయం చేసుకుంటూ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి చివరి వారం నుంచి ఏప్రిల్ తొలి వారం వరకూ అల్పపీడన ద్రోణులు ఏర్పడడంతో సాధారణ ఉష్ణోగ్రతలే నమోదయ్యాయి. గత నాలుగు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలతో పాటు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. జూన్ నెల చివరి వరకూ ఉష్ణోగ్రతలు ఇలాగే నమోదవుతాయని హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వేసవిలో నిరంతర విద్యుత్



వేసవిలో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి తగిన ఏర్పాటు చేశాం. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా (ఏలూరు ఆపరేషన్ సర్కిల్) పరిధిలో 12,49,370 గృహ విద్యుత్ సర్వీసులు, 1,51,992 కమర్షియల్ సర్వీసులు ఉన్నాయి. వేసవిలో విద్యుత్ వినియోగం సాధారణ రోజులకంటే దాదాపు 50 శాతం అధికంగా ఉంటుంది. అయినప్పటికీ ప్రజల డిమాండ్ మేరకు సరఫరా చేయడానికి ట్రాన్స్ కో అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. వ్యవసాయానికి సైతం పగటి పూట 9 గంటలు నిరంతరాయ విద్యుత్ అందిస్తున్నాం.

– పి.సాల్మన్ రాజు, ఏలూరు సర్కిల్ ఎస్ఈ, ఈపీడీసీఎల్

కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేసవిలో విద్యుత్ వినియోగాన్ని తట్టుకోవడానికి విద్యుత్ సంస్థ అధికారులు నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఆకివీడులో 220/132/33 కేవీ సబ్ స్టేషన్లు రెండు, ద్వారకా తిరుమల, నారాయణపురంలలో 132/33 కేవీ సబ్ స్టేషన్లను రూ. 109 కోట్లతో నిర్మించారు. రుస్తుంబాద, కొప్పాకల్లో 220/132/33 కేవీ సబ్‌స్టేషన్లు, టీ.నరసాపురం, ధర్మాజీగూడెంలో 132/33 కేవీ సబ్ స్టేషన్లను రూ. 219 కోట్లతో నిర్మించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 160 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీని 63 నుంచి 100కు, 100 నుంచి 160కి పెంచడానికి రూ.5.52 కోట్ల నిధులు వెచ్చించారు. జిల్లాలోని 18 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని సైతం పెంచడానికి రూ.14.43 కోట్ల నిధులు వెచ్చించారు. ఆయా సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరాకు రూ.2.50 కోట్లతో 4 లైన్లకు రూ.16 కిలోమీటర్ల విద్యుత్ తీగలను సిద్ధం చేశారు.

పాత సబ్‌స్టేషన్లకు మరమ్మతులు

పనిచేయని సబ్ స్టేషన్లను తిరిగి ఉపయోగంలోకి తీసుకొస్తూ, కొత్తవి నిర్మిస్తూ పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు. కామవరపు కోటలో 100 మెగావాట్ల సామర్థ్యం ఉన్న సబ్ స్టేషన్‌ను ఉపయోగంలోకి తీసుకొచ్చారు. భీమవరం, నల్లజర్లలో 50 మెగావాట్ల ఉన్న సామర్థ్యాన్ని 80 మెగావాట్లకు పెంచారు. ఆకివీడు వద్ద గుమ్ములూరులో, భీమడోలు మండలం గుండుగొలనులో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఇటీవలే భూమిపూజ చేసి వాటి నిర్మాణాన్ని 45 రోజుల్లో పూర్తి చేయడానికి చర్యలు చేపట్టారు. నిడమర్రులో రూ. 3.23 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

వ్యవసాయానికి కోతలు లేకుండా

వేసవిలో రైతులకు నీటి కొరత లేకుండా ఉండేందుకు, మెట్ట ప్రాంత రైతులకు బోర్ల ద్వారా నీటిని ఇచ్చేందుకు విద్యుత్ అవసరం ఎంతో ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ వేసవిని అధిగమించడానికి విద్యుత్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. జిల్లాలోని 1,01,635 వ్యవసాయ పంపుసెట్లకు నిరంతరాయంగా 9 గంటల పాటు విద్యుత్ సరఫరాకు రూ.99.48 కోట్లతో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు భోగాపురం, తాళ్ళ గోకవరం, సాగిపాడు, విజయరాయి, నిమ్మలగూడెం, చక్రదేవరపల్లి, వేగవరం, కొండగూడెం, చిక్కాలపాలెం, గౌరీపట్నం, కృష్ణంపాలెంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్లను యుద్ధప్రాతిపదికన నిర్మించి ఆయా సబ్ స్టేషన్లను ఇప్పటికే ప్రారంభించారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



నారాయణపురంలో నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): నాడు-నేడు ద్వారా చేపట్టిన పాఠశాల అదనపు తరగతి గదుల పనుల పురోగతి తీరుపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అసంతృప్తిని వెలిబుచ్చారు. సోమవారం ఉంగుటూరు ఉన్నత పాఠశాలలో చేపట్టిన అదనపు తరగతుల పనుల పురోగతిని తనిఖీచేశారు. పనుల్లో పురోగతి లేనందున అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిని పనులు పూర్తిచేసి వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను వెంకటేష్ ఆదేశించారు. అనంతరం నల్లమాడులో ఉపాధి హామీ పథకం ద్వారా అమృతసరోవర్ కింద అభివృద్ధి చేస్తున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశించిన పనిదినాలను కూలీలకు తప్పనిసరిగా కల్పించాలన్నారు. అడిగిన వారందరికి పని కల్పించాలని డ్వామా పీడీ రాముకి సూచించారు. ఉపాధిహామీ పనులను వారంలో కనీసం 2 రోజులు ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. అనంతరం యర్రమిల్లిపాడులో 32 మంది కుటుంబాలకు కేటాయించిన హౌసింగ్ లే అవుట్‌ను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని బేస్‌మెంట్ లెవల్ వరకు వచ్చి పూర్తికాకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. చిన్న లేఅవుట్‌ను కూడా పూర్తిచేయకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకొని హౌసింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లేఅవుట్‌లో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు.

న్యూస్‌రీల్

డీఐజీని కలిసిన కలెక్టర్



డీఐజీ అశోక్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు టౌన్: ఏలూరు రేంజ్ నూతన డీఐజీగా బాధ్యతలు చేపట్టిన జీవీజీ అశోక్‌కుమార్‌ను ఏలూరు కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఏలూరులోని రేంజ్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కలిశారు. జిల్లాలోని పలు అంశాలపై వారిద్దరూ చర్చించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



చేబ్రోలు రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ లావణ్య వేణి

ఉంగుటూరు: రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టరు లావణ్య వేణి ఆదేశించారు. సోమవారం చేబ్రోలు, నారాయణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోనె సంచుల సరఫరా విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. తేమ శాతం కొలిచే యంత్రాన్ని పరిశీలించారు. రైతులకు సమస్య ఎదురైతే 1800-425-6453 నెంబరుకు ఫోను చేయాలన్నారు.

అర్జీదారుల సమస్యలు వేగంగా పరిష్కరించాలి



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న డీఆర్‌వో ఏవీఎస్ఎస్ మూర్తి

ఏలూరు(మెట్రో): స్పందనలో వివిధ సమస్యల పరిష్కారం కోసం అందిన అర్జీలను సంతృప్తికరంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి అధికారులను ఆదేశించారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదని ఏలూరు గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణరెడ్డి, సత్యనారాయణలతో కలిసి రెవెన్యూ అధికారి ఏవీఎస్ఎస్ మూర్తి ప్రజల నుంచి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ ఏవీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 177 అర్జీలు అందాయన్నారు. స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఈ కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్పందనలో అందిన దరఖాస్తులు రీఓపెన్ కాకుండా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలని అన్నారు.

పదో తరగతి పరీక్షకు 3,769 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఎస్ఎస్‌సీ పరీక్షల్లో భాగంగా సోమవారం ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ -2 పరీక్షతో పాటు ఓల్డ్ ఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1 పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,783 మందికి విద్యార్థులకు 3,769 మంది హాజరు కాగా 14 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్వీ రవిసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి



స్పందనలో ఫిర్యాదుదారుల సమస్యలు వింటున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించటం, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందనలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. బాధితుల సమస్యలపై సంబంధిత స్టేషన్ అధికారులకు ఫోన్‌చేసి వాటి పరిష్కారంపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్ళ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులకు స్పందిస్తే బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుందని హెచ్చరించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో పదో తరగతి పరీక్షా కేంద్రాలను, ఏలూరు వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లను ఎస్పీ మేరీ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, విద్యార్థులకు మౌలిక సదుపాయాలపై పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఎస్పీ వెంట ఎస్‌బీ సీఐ ఎం.సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు. వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లను ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ కౌంటర్లను పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలపై సత్వరమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లకు ఆయా సమస్యలపై వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా నడచుకోవాలనీ, ప్రతీ ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌లోనూ నమోదు అయ్యే కేసుల వివరాలు, ప్రత్యేక అంశాలు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

పది పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు నిర్ణీత సమయానికి అరగంట ముందుగా చేరుకోవాలని ఎస్పీ మేరీ ప్రశాంతి తెలిపారు. ఎలాంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

దిశ మరింత బలోపేతం

- గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక డ్రైవ్
- సోషల్ మీడియాలో విద్వేషపూరిత ప్రచారంపై నిఘా
- రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు
- 'సాక్షి'తో ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్



సాక్షి ప్రతినిధి, ఏలూరు: దిశ పోలీస్‌స్టేషన్లను మరింత బలోపేతం చేస్తామని.. ఏలూరు రేంజ్ పరిధిలోని అన్ని పోలీస్ జిల్లాల్లో మహిళల రక్షణ, భద్రత కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏలూరు రేంజ్ నూతన డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు, విద్వేషపూరిత ఘటనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని చెప్పారు. రేంజ్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని.. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ రవాణా కట్టడి చేస్తామని వివరించారు. సోమవారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడి ప్రాధాన్యతాంశాలు వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే..

గంజాయి కట్టడికి స్పెషల్ డ్రైవ్

రేంజ్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. గతేడాది రేంజ్ పరిధిలో 3 లక్షల కిలోలకు పైగా గంజాయి ధ్వంసం చేశాం. రేంజ్ పరిధిలో జాతీయ రహదారి ఎక్కువ ఉండటం వల్ల అక్రమ రవాణాకు అవకాశం ఉంది. ఈ క్రమంలో రహదారిపై ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి కట్టడి చేస్తాం. కళాశాల స్థాయికి గంజాయి వ్యాప్తి చెందకుండా అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు గతంలో గుర్తించిన ప్రాంతాల్లో కీలక నిఘా కొనసాగుతుంది. రేంజ్ పరిధిలోని ఎస్పీలతో ప్రతి 15 రోజులకోసారి సమీక్షలు నిర్వహించి పురోగతి సాధిస్తాం.

దిశతో మహిళలకు రక్షణ

దిశ పోలీస్‌స్టేషన్లు దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచాయి. రేంజ్ పరిధిలోని 6 పోలీస్ జిల్లాల్లో దిశ స్టేషన్లు వచ్చాక దిశ యాప్ డౌన్‌లోడ్ మొదలుకుని పోక్సో యాక్ట్ కింద నమోదయ్యే కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. పోక్సో కేసుల్లో సాధ్యమైనంత త్వరగా శిక్ష పడేలా చార్జీషీట్ దాఖలు చేస్తున్నాం. మహిళా పోలీసులతో సచివాలయ మహిళా పోలీసుల్ని సమన్వయం చేస్తున్నాం. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్రామ, వార్డు సచివాలయాల్లో సగటున 20-25 మంది మహిళా పోలీసులు అదనంగా ఉన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చిన్నారులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగేలా మహిళా పోలీసులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం.

రెచ్చగొడితే కఠిన చర్యలు

సోషల్ మీడియాలో కొందరు రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారు. విద్వేషపూరిత వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. సోషల్ మీడియా యాక్ట్ రూల్స్‌ను అనుసరించి విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిపై సీరియస్‌గా వ్యవహరించడంతో పాటు స్టేషన్ల వారీగా నిరంతరం నిఘా కొనసాగేలా చేస్తాం. సోషల్ మీడియాలో చిన్న మెసేజ్ పెట్టి గందరగోళం సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. చిన్న పోస్టు ద్వారా కుల, మత ఘర్షణలకు అవకాశం కల్పించి మూడు, నాలుగు రోజుల పాటు శాంతిభద్రతలకు ఇబ్బందులు కలిగించే కొందరిని ఇప్పటికే గుర్తించాం.

పక్కాగా లా అండ్ ఆర్డర్ అమలు

రేంజ్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పక్కాగా అమలు చేస్తాం. పోలీసులపై ఫిర్యాదులు వస్తే రోజుల వ్యవధిలో విచారణ పూర్తి చేసి సీరియస్‌గా స్పందిస్తాం. స్టేషన్లకు వచ్చే వారికి పూర్తి న్యాయం బాధ్యత సంబంధిత సీఐలు, ఎస్సైలపై ఉంది. ప్రలోభాలకు లొంగితే సస్పెన్షన్ వేటు తప్పదు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేస్తాం.

ఏలూరు కలెక్టరేట్ వద్ద విద్యార్థుల ఆందోళన



ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న జంగారెడ్డిగూడెం నోవా కాలేజ్ విద్యార్థులు

ఏలూరు (టూటౌన్): అధిక ఫీజుల కోసం వేధిస్తున్న జంగారెడ్డిగూడెం నోవా కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలేజ్‌లో డి.ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. కాలేజ్‌లో చేరినప్పుడు చెప్పిన ఫీజుకు అదనంగా రూ.75 వేలు చెల్లించాలని యాజమాన్యం కోరుతుందని విద్యార్థులు ఆరోపించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ జీవో ఉన్నట్లు నకిలీ జీవో కాపీని చూపి అదనపు ఫీజుల కోసం ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ ఫీజు పేరుతో ఏడాదికి రూ.15వేలు చొప్పున ఐదేళ్ల కోర్సుకు మొత్తం రూ.75 వేలు చెల్లించాలని పట్టుబడుతున్నారని చెప్పారు. ప్రశ్నించిన విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, పరీక్ష ఫీజులు కట్టించుకోకుండా తమను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నెల 17వ తేదీ పరీక్షలకు ఫైన్‌తో సహా చెల్లించేందుకు ఆఖరి తేదీ అయినా హాస్టల్ ఫీజు చెల్లించలేదనే సాకుతో చాలా మంది విద్యార్థుల నుండి పరీక్ష ఫీజు కట్టించుకోలేదంటూ ఆరోపించారు.

స్పందన అర్జీలు సంతృప్తికరంగా పరిష్కరించాలి



కలెక్టరుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజలు.. చిత్రంలో ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీలను సంతృప్తికరంగా, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉంగుటూరు మండలం నారాయణపురం లయన్స్ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందనలో 102 అర్జీలు అందచేశారు. ప్రధానంగా దాళ్వాపంట చేతికి వచ్చినా సంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సంచులు ఇప్పించి ధాన్యం కొనుగోలు చేయించాలని చేబ్రోలు గ్రామానికి చెందిన కందపు రెడ్డి వాసు ఆధ్వర్యంలో 50 మంది రైతులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. సివిల్ సప్లయిస్ డీఎంని పిలిచి కలెక్టరు మాట్లాడి రైతుల సమస్య పరిష్కరించమని ఆదేశించారు. ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రాత్రి నుంచే సంచులు రావడం మొదలయ్యాయని త్వరలోనే పరిష్కరం అవుతాయని తెలిపారు. బాదంపూడి సొసైటీలో నిధులు గోల్‌మాల్ వ్యవహారంపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని వెల్లమిల్లి, బాదంపూడి గ్రామాలకు చెందిన పలువురు వినతి పత్రం అందచేశారు. ఉంగుటూరులో ఫిల్టరు నీరు ఇవ్వకుండా బోరునీరు ఇస్తున్నారని ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు ఫిర్యాదు చేశారు. సదరం గుర్తింపు కార్డు ఉన్నా వికలాంగ పింఛన్ రావడం లేదని కై కరానికి చెందిన శానం ఏసు ఫిర్యాదు చేశాడు. నాచుగుంట పంచాయతీ ధర్మ చెరువు ఆక్రమణకు గురవుతుందని చర్యలు తీసుకోవాలని ఈపిచర్ల గంగాధరరావు ఫిర్యాదుచేశారు. కైకరంలోని తన 12 ఎకరాల చేపల చెరువుకు ప్రభుత్వ భూమి నుంచి దారి ఇప్పించాలని ఫత్తేపురానికి చెందిన ఆర్. సీతారామరాజు ఫిర్యాదు చేశారు. ఇలా అనేక సమస్యలపైన కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. జాయింట్ కలెక్టరు బి.లావణ్యవేణి, ఆర్డీఓ పెంచల కిషోర్, జెడ్పీ సీఈవో రవికుమార్, డీపీఓ మల్లిఖార్జునరావు, డ్వామా పీడీ రాము, డీఎల్‌డీఓ రమణ, డీఆర్‌డిఓ పీడీ విజయరాజుతో కలిసి అర్జీలు స్వీకరించారు.

మంత్రి జోగి రమేష్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ఏలూరు(మెట్రో): గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం ఏలూరు పర్యటన సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం అమలుపై సమీక్షకు మంత్రి జోగి రమేష్, గృహనిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజేయ్ జైన్‌లు ఏలూరు వస్తున్నారు. సమీక్షకు సంబంధించి ఆయా అంశాలపై సంబంధిత అధికారులు పూర్తి స్పష్టతతో ఉండాలన్నారు. ఈ నెల 18న ఉదయం 10 .45 గంటలకు మండలంలోని పోణంగి లేఅవుట్‌ను మంత్రి పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో పనుల పురోగతిపై సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 .30 గంటలకు భీమడోలులోని వైఎస్ఆర్ జగనన్న కాలనీని సందర్శిస్తారు. సాయంత్రం 4 గంటలకు విజయవాడ వెళ్తారు.

మన్యంలో పర్యటించిన అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్



కామయ్యకుంటలో పర్యటిస్తున్న అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్

బుట్టాయగూడెం: మండలంలోని మారుమూల గ్రామమైన కామయ్యకుంటలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్ సోమవారం పర్యటించారు. గ్రామంలోని సచివాలయాన్ని సందర్శించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు సచివాలయ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామస్తుల జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పంటల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలుతీరును, వారికి అందుతున్న వివరాల గురించి తెలుసుకున్నారు. మరో నాలుగు రోజుల పాటు ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో ట్రైనీ కలెక్టర్ పర్యటించి వారి స్థితిగతులు, ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకుంటారని ఐటీడీఏ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ పీవీఎస్ నాయుడు, వీఆర్‌ఓ ప్రియాంక, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈబీ దాడుల్లో ముగ్గురి అరెస్టు

నూజివీడు: స్థానిక ఎస్ఈబీ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల పరిధిలో సోమవారం నిర్వహించిన దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ టీ గోపాలకృష్ణ చెప్పారు. ఆగిరిపల్లి మండలంలోని సింహాద్రి అప్పారావుపేటలో దేరంగుల కిషోర్‌బాబు వద్ద 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేశామన్నారు. అలాగే చాట్రాయి మండల పోతనపల్లికి చెందిన మాలావతి జ్యోతి వద్ద 2 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. అదేవిధంగా ముసునూరుకు చెందిన అనగాని కృష్ణారావును అదుపులోకి తీసుకుని, అతని నుంచి తెలంగాణకు చెందిన 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

ముసునూరులో 35 బాటిళ్లు స్వాధీనం

ముసునూరు: అక్రమంగా మద్యం తరలిస్తుండగా రమణక్కపేటకు చెందిన రంగు వెంకటేశ్వరరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 35 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ గోపాలకృష్ణ సోమవారం చెప్పారు.

22 నుంచి వెంకన్న వైశాఖ బ్రహ్మోత్సవాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రామచంద్రరావుపేటలోని శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు స్వామివారి చతుఃస్త్రింశత్ వార్షిక వైశాఖ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈఓ నాగం సన్యాసిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 22వ శ్రీవారిని, దేవేరులను పెండ్లికుమారుడిగా, పెండ్లి కుమార్తెలను చేస్తారన్నారు. 23న వైతేయ ప్రతిష్ఠ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్ఠ జరుగుతాయన్నారు. 24న శ్రీ ధన్వంతరేష్టి, స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామన్నారు. 25న భగవద్రామానుజ తిరునక్షత్రం సందర్భంగా విశేష పంచామృత అభిషేకాలు, శ్రీ సుదర్శన నారసింహేష్టి నిర్వహిస్తారన్నారు. 26న శ్రీమహాలక్ష్మీ హోమం, శ్రీహనుమంత వాహనోత్సవం జరుగుతాయన్నారు. 27న ఉత్సవాల ముగింపు సందర్భంగా ఉత్సవ మహాపూర్ణాహుతి, స్వామివారికి తిరుప్పావడ సేవ, చక్రస్నానం, ధ్వజావరోహణ, శ్రీపుష్పయాగ మహోత్సవం, శ్రీవారి శయనోత్సవం నిర్వహిస్తామన్నారు.

MUNICIPAL CORPORATION,ELURU
e-PROCUREMENT TENDER NOTICE No: 30-42 / GGMP- Grant. GGMP - Mpl. Funds. 15th FC & General /2023-24 Dated : 17.04.2023.

The Commissioner,Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for " **Providing CC Drains & CC Road, Construction of Multipurpose Community Hall, Construction of Shed for Office Room Hindu Burial Ground, Providing Bathing Ghats, Providing Minor Repairs on Foot over bridges, Dividers, Providing Greenery, Providing Model Smart Street and Desilting of Drains for various places in Municipal Corporation, Eluru"** Total No of Works is 13 with an amount of **Rs. 267.59 Lakhs**.

Tender schedules are available on e-procurement market place from **19.04.2023.** Last date of receipt of tenders is **26.04.2023.** Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812- 245990).

Commissioner,
Municipal Corporation,Eluru.

నిప్పు ముప్పు తప్పేలా!

- వేసవిలో పొంచి ఉన్న అగ్ని ప్రమాదాలు
- నివారణచర్యల పై ముమ్మరంగా కార్యక్రమాలు
- పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అవగాహన
- ఈ నెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు

తణుకు: ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయిలో నమోదవుతాయనే హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఇదే సమయంలో అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయి. సాధారణంగా వేసవిలోనే అగ్ని ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గించి ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్‌తో ప్రజలను అప్రమత్తం చేస్తోంది. ఇందుకు ఈనెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తోంది. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. 1944లో ముంబాయి డాక్ యార్డులో అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో మంటలను అదుపు చేసేందుకు వెళ్లిన 66 మంది ఫైర్ సిబ్బందితోపాటు అనేక మంది ప్రమాదంలో మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చేందుకు ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించి అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అగ్నిమాపక అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తణుకు అగ్నిమాపక అధికారి ఐ.అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది తణుకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు.

ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

- గృహాలకు సంబంధించి ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైర్లను వాడాలి. పాడైన వైర్లను వాడి ఓవర్‌లోడ్ వేయకూడదు. ఎలక్ట్రికల్ సాకెట్‌లో కెపాసిటీకి తగిన ప్లగ్‌ను మాత్రమే వాడాలి. ఎక్కువ రోజులు ఇల్లు వదిలి వెళ్లేటప్పుడు మెయిన్ స్విచ్ ఆఫ్ చేసుకోవాలి. చిన్నపిల్లలను వంటగదులకు దూరంగా ఉంచాలి. గ్యాస్ వాడేశాక రెగ్యులేటర్ ఆఫ్ చేయాలి. నాణ్యత గల ట్యూబ్ వినియోగించాలి.
- పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్‌లో ఫైర్ అలారం, స్మోక్ డిటెక్టర్లు అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి. ఎలక్ట్రికల్ షార్ట్‌సర్క్యూట్ జరగకుండా మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్స్‌ను అమర్చాలి. ప్రమాదానికి ఆస్కారమున్న ప్రదేశాలను ముందుగా గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలి. ఫ్లేమ్ ప్రూఫ్, మోటార్ స్పార్క్ స్విచ్‌లను మాత్రమే ఉపయోగించాలి. ఫైర్ ఎవాక్యుయేషన్ డ్రిల్‌ను ప్రతి మూడు నెలలకోసారి ప్రాక్టీసు చేస్తుండాలి.
- గోదాములు, గిడ్డంగులకు సంబంధించి స్టాకును చెక్క స్లాపర్లపై నిల్వ చేయాలి. వస్తువులను వేర్వేరుగా స్టోరేజ్ అరల్లో నిల్వచేసి మధ్యలో గ్యాంగ్‌వే, క్రాస్ సెక్షన్లు ఉంచాలి. 4.5 మీటర్లు ఎత్తు కంటే ఎక్కువలో వస్తువులు నిల్వ చేయకూడదు.
- గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా ఎండిన గడ్డిని వాములుగా చిన్నవి వేయాలి. వీటికి నివాస గృహాలకు 60 అడుగుల దూరంలో ఉంచాలి.
- కర్మాగారాల్లో కార్మికులకు బేసిక్ ఫైర్ ఫైటింగ్‌లో శిక్షణ ఇవ్వాలి. మిషనరీ బెల్టులు, పుల్లీలు, విద్యుత్ పరికరాల నుంచి నిప్పు రాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సర్క్యూట్‌లను ఓవర్ లోడ్ చేయాలి.
- విద్యుత్ ప్రమాదాల సమయంలో నీటిని ఉపయోగించరాదు. పొడి ఇసుకను మాత్రమే వాడాలి. మెయిన్ స్విచ్ ఆఫ్ చేశాకే మంటలను ఆపే ప్రయత్నం చేయాలి. విద్యుత్ ప్రవహిస్తున్న వైర్లు, తీగలపై అత్యవసర పరిస్థితుల్లో కార్బన్ డయాక్సైడ్ ఎక్స్ ట్వింగిషర్‌ను ఉపయోగించాలి.



తణుకు వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది



తణుకులో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

నిబంధనలు పాటించాలి



అగ్నిప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అజాగ్రత్త కారణంగానే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతుంటాయి. ప్రమాదం సంభవిస్తే వెంటనే 101 నంబర్‌కు కాల్ చేయాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, దుకాణాలు, సినిమా హాళ్లు, పరిశ్రమల్లో అగ్నిమాపక నివారణ పరికరాలు కచ్చితంగా అందుబాటులో ఉంచాలి. నిబంధనలు పాటించకపోతే ఫైర్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం.
– ఐ.అజయ్‌కుమార్, ఫైర్ అధికారి, తణుకు

● గడపగడపకు సంక్షేమం



ఏలూరు టౌన్: ఏలూరు 43వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళ సమస్యను తెలుసుకుంటున్న ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని



బుట్టాయగూడెం: రామన్నగూడెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

కానిస్టేబుల్‌ని అంటూ ఇంట్లోకి చొరబడి..



ఇంట్లోకి చొరబడిన బాలు

దెందులూరు: పోలీస్ కానిస్టేబుల్‌ను అంటూ రాత్రి వేళ ఇంట్లోకి చొరబడిన ఓ వ్యక్తికి పోతునూరు గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పచెప్పి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పంగిడిగూడెం గ్రామానికి చెందిన బాలు అనే వ్యక్తి తాను కానిస్టేబుల్‌నంటూ పోతునూరు గ్రామానికి చెందిన సింహాద్రి వాసు ఇంట్లో ఆదివారం రాత్రి చొరబడ్డాడు. అంతేకాక అతని కుమారుడిపై దౌర్జన్యం చేసి కొట్టడంతో కుటుంబ సభ్యులు అతనిని అడ్డుకున్నారు. రాత్రి వేళ ఇంట్లోకి రావడమే దౌర్జన్యం చేయడంతో గ్రామస్తులతో కలిసి అతనికి దేహశుద్ధి చేశారు. అనంతరం నిందితుడిని దెందులూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి ఫిర్యాదు చేశారు.

కనులపండువగా శ్రీచక్రవార్యుత్సవం

ద్వారకాతిరుమల: పురాతన ఆలయమైన లక్ష్మీపురంలోని శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ, వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రీనివాసుని కల్యాణ మహోత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ ఆవరణలో శ్రీచక్రవార్యుత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకను పండితులు, అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని సుగంధభరిత పుష్పమాలికలు, మామిడితోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. శ్రీచక్రవార్యుత్సవం అనంతరం స్వామి, అమ్మవార్లను ఒక వేదికపై ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి ఆలయ ధ్వజస్తంభం వద్ద ధ్వజ అవరోహణను ఘనంగా జరిపారు. మంగళవారం రాత్రి జరుగనున్న ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.



ధ్వజ అవరోహణను నిర్వహిస్తున్న అర్చకులు

రేపు 'తిరుమల'లో అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరంలోని తిరుమల విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జేఈఈ (మెయిన్స్), జేఈఈ (అడ్వాన్స్‌డ్), నీట్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో 10వ తరగతి తరువాత చేరబోయే వివిధ కోర్సులు, ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ పోటీ పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధంగా ఉండాలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

గేదెల యజమానిపై గంజాయి ముఠా దాడి

నలుగురు నిందితుల అరెస్టు



బాధితుడు కరణం హరిబాబు

భీమడోలు: గేదెలు యజమానిపై దాడి ఘటనలో గంజాయి ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. భీమడోలులోని ఇందిరాకాలనీకి చెందిన కరణం హరిబాబు తన గేదెలను కోమటిగుంట ఏరియాలో ఆదివారం సాయంత్రం మేపుకుంటున్నాడు. ఇదిలా ఉండగా, భీమడోలులోని ఇందిరాకాలనీ, బీసీ కాలనీలకు చెందిన గంజాయి, హత్య కేసులో బెయిల్‌పై బయట ఉంటున్న నిందితులు మద్దా కల్యాణ్, బెంగుళూరులో అడవిడి ప్రాంతంలో గంజాయి అమ్ముతూ పట్టుబడిన ముద్దాయి కర్రి సత్యనారాయణతో పాటు వారి స్నేహితులు గండి నవీన్, వెజ్జు శ్రీనివాస్ నాయుడు బైక్‌పై గంజాయి, మద్యం మత్తులో ఆ ప్రాంతంలో రాడ్‌లను పట్టుకుని సంచరిస్తున్నారు. అదే సమయంలో గేదెలను కాస్తున్న కరణం హరిబాబు వారి కంట పడ్డాడు. దీంతో వీరు హరిబాబును డబ్బులు ఇవ్వాలంటూ బెదిరించారు. తన దగ్గర లేవనడంతో కోపోద్రేక్తులై హరిబాబు తలపై రాడ్‌తో కొట్టారు. తీవ్ర గాయాలైన హరిబాబును కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ నిందితులను అరెస్ట్ చేశారు. గంజాయి ముఠాపై కేసులున్నప్పటికీ బెయిల్‌పై వచ్చి తమ ప్రాంతాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా చెలరేగిపోతున్నారని, నిత్యం ఇళ్లపై దాడులు చేస్తున్నారని బీసీ, ఇందిరా కాలనీవాసులు సీఐ వి.వెంకటేశ్వరరావు, ఎస్సై చావా సురేష్‌కుమార్‌లకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ మాట్లాడుతూ నిందితులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడంతో వారంతా వెనుదిరిగారు.

● అవగాహనే 'కీల'కం



భీమడోలులో పాఠశాలలో గ్యాస్ సిలిండర్ నుంచి వచ్చే మంటలను సిబ్బంది పర్యవేక్షణలో ఆర్పుతున్న విద్యార్థి

అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో వాటి నివారణకు ఏం చర్యలు తీసుకోవాలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం భీమడోలు పాఠశాలలో నిర్వహించిన మాక్ డ్రిల్‌లో భాగంగా గ్యాస్ సిలిండర్ నుంచి లీకేజీ వల్ల మంటలు చెలరేగిన సందర్భంలో దానిని ఎలా ఆర్పాలో ఓ విద్యార్థితో ప్రయోగాత్మకంగా ఇలా చేయిస్తూ వివరించారు.
- భీమడోలు

స్వర్ణకారుల 'ఉమ్మడి' వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్కోజు



లక్కోజు రాజగోపాలచారి

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్వర్ణకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏలూరుకు చెందిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు రాజగోపాలచారి ఎన్నికయ్యారు. ఈనెల 16న రాత్రి పాలకొల్లులో రాష్ట్ర అధ్యక్షులు కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. వివరాలను లక్కోజు రాజగోపాలాచారి సోమవారం ఏలూరులో విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేస్తున్నామన్నారు. కార్పొరేట్ రంగం వల్ల స్వర్ణకారులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. బ్యాంకుల్లో అప్రైజర్లుగా పనిచేసే స్వర్ణకారులను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం హెచ్‌యూఐడీ హాల్ మార్క్ విధానం స్వర్ణకారులకు చాలా ఇబ్బందికంగా ఉందని, స్వర్ణకారులు ప్రత్యేకంగా హాల్ మార్కింగ్ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సిందిగా రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని స్వర్ణకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. స్వర్ణకారులకు 150 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. దీనిపై ఇంకా పొందని స్వర్ణకారుల కొరకు విద్యుత్ ఎస్ఈతో మాట్లాడి పరిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని స్వర్ణకారులకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికై తన వంతు సహకారం అందజేస్తానని లక్కోజు రాజగోపాలాచారి చెప్పారు. స్వర్ణకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన లక్కోజు రాజగోపాలాచారికి నగరంలోని పలువురు అభినందనలు తెలిపారు.

దాడి ఘటనలో ఇరు వర్గాలపై కేసులు

ఆగిరిపల్లి: ఈదరలో మామిడి తోటకు నీళ్లు పెట్టే విషయమై అన్నదమ్ముల బిడ్డలైన సర్నాల రాంబాబు, సర్నాల సాంబశివరావు ఈ నెల 16న కొట్టుకున్నారు. ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చంటిబాబు సోమవారం చెప్పారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE

■ తణుకు వీరభద్రపురం మున్సిపాలిటీ వెల్పూరు రోడ్డుని అనుకొని ఉన్న కమర్షియల్ సైట్ 1368 చ॥గ॥ స్థలం ఏక మొత్తంగా కాని రెండు బిట్లుగా కాని అమ్మబడును. సంప్ర: 9247739337 [P-1214971]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5735]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781957]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1193785]

Wanted

■ భీమవరం లో సీసీ కెమెరా వర్క్ చేయుటకు హెల్పర్స్ కావలెను. అర్హత: 10th, ITI, INTER ఫెయిల్ మరియు పాస్. రూమ్ + ఫుడ్ ఇవ్వబడును. జీతం: 6,000. 6 నెలల తరువాత జీతం పెంచబడును. సంప్ర: 93928 04906 [P-1233156]

■ Lady Teachers to Teach Primary classes all subjects Q.D.Ed, B.Ed, PG Degree Variant primary School R.R.Pet Eluru. Ph:94902 93441, 99085 43399 [P-1214627]

■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F Ceretakers కావలెను.జీతం:16–18వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్సు గలవు. +91 6300813664 [G-537]

■ నర్సాపురంలోని మోర్ సూపర్ మార్కెట్ నందు పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. Salary: 11,000/-(8Hours) ESI+EPF కలవు. 9985121999, 9885295999 [G-551]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటి వద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20,000 వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర॥ 8019995348 [G-785742]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785852]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ కాల్ చేయండి. 9573633520, 9059633520 [M-1190671]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 16K–18K, విజయవాడ ఫోన్ : 9640528899, 9640648899 [HA-57]

■ TANMAYEE ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ, సూపర్‌వైజర్, ఆయాలు, వంటమనిషి కావలెను. వయసు 20 నుండి 50 సం॥ ఫోన్ : 9652423559, 7093911010, 9573000987 [HA-66]

■ తాడేపల్లి గూడెం పరిసర ప్రాంతాలలోని ప్రముఖ దిన పత్రికలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు కావలెను. అర్హతలు: వయస్సు: 30–45సం॥ ఇంటర్/డిగ్రీ, ఎత్తు: 05-06పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలిటరీ వారికి ప్రాధాన్యత, లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 11గం.నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్‌గార్డెన్స్, ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన, గుంటూరు. 7095125556, 0863-2951838 [G-29]

Advertise in Classifieds
Rs. 350/- for 4 lines only
Additional Line Rs. 85/-
Best & Affordable Schemes also available
Automobile
Education
Real Estate
Services
Wanted

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED

Training Company ... SOFTWARE TRAINERS ... FACULTIES ...
Web Technologies, Java Fullstack, Python, Digital Marketing, HR Management, Tally & Business Accounts
Contact :7995726684,7993199778
Mail ID: techinitprocess@gmail.com
Location: ఏలూరు, తణుకు, భీమవరం, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, పాలకొల్లు
No.Of Positions : 2 for Each Technology

BHIMAVARAM INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
Pennada-Bhimavaram - 534 243, W.G.Dist., AP
WALK-IN-INTERVIEW
On 19-04-2023 to 26-04-2023 From 10.00 AM onwards
Applications are invited for the Assistant Professors, Associate Professors and Professors for the following Programs
• CSE • ECE • Mathematics
• Computer Programmers & Hardware Engineers
• Office Assistants, Accountant (Expert in Tally, ERP) & Office Boys (Attenders)
For more details Contact : 91778 33043, 63012 88818 PRINCIPAL

WE ARE HIRING
PHYSICAL EDUCATION TRAINERS (P.E.Ts)
(FEMALE) For the Academic Year 2023-24
Details of Recruitment
Date of Written Test & Time: 22nd & 23rd April from 9:00 AM to 5:00 PM
ATTRACTIVE SALARY FOR THE DESERVING CANDIDATES
Candidates can attend Written Test at your nearest branch
ADITYA SCHOOLS

PALAKOL	NARASAPURAM	TADEPALLIGUDEM
Brodipeta	Karthikeya Nagar	Mahalaxmi Nagar
9963176663	9701676661	8367576661

WANTED TEACHERS

A well reputed School in Kaikaluru, Eluru (Dist.), requires the candidates for the following vacancies for the academic year 2023-2024.

Post	Qualification
1.Preprimary Teachers	Any Degree
2.Primary Teachers	TTC or B.Ed. with any Degree
3.High School Teachers (Hindi, English, Maths, P.S., N.S. and Social)	Degree with B.Ed. or Post Graduates (All subjects)
4.P.E.T	Male and Female with B.P.Ed.
5.I.I.T. Foundation	Only Experienced Teachers

Attractive Salary is offered based on qualification and experience.
Interested candidates can apply to school whatspp 6303 602 774 within Seven days.
TVNRM **NATIONAL SCHOOL**
Near Saibaba Temple, Kaikaluru, Eluru (Dist)-521 333.
Ph : 6303 602 774